## అధ్యాయము 19

# సొదొమ మరియు గొమొఱ్ఱాల పతనము

సొదొమ మరియు గొమొఱ్ఱా కొరకు అబ్రాహాము వేడుకున్నప్పటికీ (18:23–33), ఈ దుష్ట నగరాలు మాత్రం పతనానికి నిర్ణయించబడ్డాయి. ఎందుకంటే, వారు తమ చెడ్డ మార్గాలను కొనసాగించారు. ఈ అధ్యాయములో, స్పష్టముగా కనబడుతున్న వారి దోషము వివరించబడింది (19:1–11). లోతును కాపాడుటలో దేవుని దయ కనుపరచబడింది (19:12–22), అయితే ఆయన న్యాయం సొదొమ మరియు గొమొఱ్ఱా పతనములో విశదపరచబడింది (19:23–29). అతని కుమార్తెలు మరియు అతను వావి తప్పగా కలిగిన మోయాబు మరియు అమ్మోను యొక్క జననముతో ఈ అధ్యాయం ముగుస్తుంది (19:30–38). తరువాత కాలంలో, తూర్పు వైపు ఇశ్రాయేలుకు తీరంగా ఉంటుంది.

### ప్రజల దుర్మార్గం వర్ణించబడింది (19:1–11)

**1ఆ సాయంకాలమందు ఆ ఇద్దరు దేవదూతలు సొదొమ చేరునప్పటికి లోతు
సొదొమ గవినియొద్ద కూర్చుండియుండెను. లోతు వారిని చూచి వారిని
ఎదుర్కొనుటకు లేచి సాష్టాంగ నమస్కారముచేసి 2– నా ప్రభువులారా, దయచేసి
మీ దాసుని యింటికి వచ్చి రాత్రి వెళ్లబుచ్చి కాళ్లు కడుగుకొనుడి, మీరు పెందలకడ
లేచి మీ త్రోవను వెళ్లవచ్చునని నెను. అందుకు వారు– ఆలాగు కాదు, నడివీధిలో రాత్రి
వెళ్లబుచ్చెదమని చెప్పిరి. 3అయినను అతడు మిక్కిలి బలవంతము చేసినప్పుడు
వారు అతని తట్టు తిరిగి అతని యింట ప్రవేశించిరి. అతడు వారికి విందుచేసి పొంగని
రొట్టెలు కాల్చగా వారు భోజనముచేసిరి. 4వారు పండుకొనక ముందు ఆ
పట్టణస్థులు, అనగా సొదొమ మనుష్యులు, బాలురును వృద్ధులును ప్రజలందరును
నలుదిక్కులనుండి కూడివచ్చి ఆ యిల్లు చుట్టవేసి 5లోతును పిలిచి–ఈ రాత్రి నీ
యొద్దకు వచ్చిన మనుష్యులు ఎక్కడ? మేము వారిని కూడునట్లు మా యొద్దకు**

**వారిని వెలుపలికి తీసికొని రమ్మని అతనితో చెప్పగా [6]లోతు వెలుపల ద్వారము నొద్దనున్న వారి దగ్గరకు వెళ్లి తన వెనుక తలుపువేసి [7]అన్నలారా, ఇంత పాతకము కట్టుకొనకుడి; [8]ఇదిగో పురుషుని కూడని యిద్దరు కుమార్తెలు నాకున్నారు. సెలవైతే వారిని మీ యొద్దకు వెలుపలికి తీసికొని వచ్చెదను, వారిని మీ మనస్సు వచ్చినట్లు చేయుడి. [9]ఈ మనుష్యులు నా యింటినీడకు వచ్చియున్నారు గనుక వారిని మీరేమి చేయకూడదని చెప్పినప్పుడు వారు–నీవు అవతలికి పొమ్మనిరి. మరియు వారు–వీడెవడో మనలోనికి పరదేశిగావచ్చి తీర్పరిగానుండ చూచు చున్నాడు; కాగా వారికంటే నీకు ఎక్కువ కీడు చేసెదమని చెప్పి లోతు అను ఆ మనుష్యునిమీద దొమ్మిగాపడి తలుపు పగులగొట్టుటకు సమీపించిరి. [10]అయితే ఆ మనుష్యులు తమ చేతులు చాపి లోతును ఇంటిలోపలికి తమ యొద్దకు తీసికొని తలుపు వేసిరి. [11]అప్పుడు వారు పిన్నలు మొదలుకొని పెద్దలవరకు ఆ ఇంటి ద్వారము దగ్గరనున్న వారికి కనుమబ్బు కలుగజేయగా వారు ద్వారము కనుగొనలేక విసికిరి.**

**వచనము 1**. ఆ సాయంకాలమందు ఆ **ఇద్దరు దేవదూతలు సొదొమ చేరుకున్నారు** అని వాక్యము చెప్తుంది. “దూతలు” (מַלְאָכִים, *mal’akim*) అని అనువదించబడిన పదమునకు అక్షరార్థంగా “వార్తాహరుడు.” అయితే, అది మానవ లేదా దైవ వర్తకులను సూచిస్తుండగా, ఈ దేవదూతలే ముందు అధ్యాయములో యెహోవాతో కలిసియున్నవారు. కథ కొనసాగేకొద్ది గుర్తింపు స్పష్టమౌతుంది (19:10, 11 చూడండి).

18వ అధ్యాయంలో సంఘటనల వలె అదే దినమందు సాయంత్ర సమయానా లేదా మరుసటి దినం ముగిసేలోపు వారు సొదొమకు చేరుకున్నారో కథకుడు చెప్పలేదు. ఒకవేళ అది అదేరోజు అయితే మరియు సొదొమ మృత సముద్రం యొక్క ఉత్తర కొనన ఉన్నట్లయితే, మమ్రే (లేదా హెబ్రోను) నుండి సోదొమకు సుమారు ఇరవై మైళ్లు ప్రయాణం. ఒకవేళ సొదొమ మృతసముద్రము యొక్క దక్షిణ కొనన ఉంటే, అబ్రాహాము యిద్దరు అతిథులు తమ అవతల గమ్యం చేరుకోడానికి సుమారు నలభై మైళ్లు ప్రయాణం చేయాలి. సామాన్య మనుష్యులు మధ్యాహ్నం మరియు సాయంత్రం మధ్య వ్యవధిలో తక్కువ దూరం నడిచేవారు కారు, మరియు ఎక్కువ దూరం కూడా కాదు. దూరంతో సంబంధం లేకుండా, వారు ఒకవేళ ముందు అధ్యాయంలో జరిగిన సంఘటనల దినమందే వచ్చియుంటే, వార్తాహరులు ప్రయాణం చేసిన వేగం వారి అసమాన్యమైన స్వభావాన్ని సూచిస్తుంది.

సాయంత్రం దూతలు వచ్చినప్పుడు, **లోతు … సొదొమ గవిని యొద్ద కూర్చొనియుండెను**. ఈ సంఘటన, ముందు జరిగిన దానికంటే దేవదూతలు వచ్చినప్పుడు అబ్రాహాము గుడారపు ద్వారమందు కూర్చున్నాడు అనుదానికి వ్యతిరేకంగా ఉంది (18:1). ఇక్కడ వాడిన భాష, లోతు సంచారము చేసే

గతమును నగర జీవనంతో మార్చుకున్నాడన్న విషయాన్ని చదువరులకు గుర్తుచేస్తుంది. అబ్రాహాముతో వేరుపడిన తదుపరి, "సొదొమ దగ్గర తన గుడారమును వేసుకొనెను" (13:12). కొంతకాలం తరువాత, తన "ఇంటిలో" (19:2) "సొదొమలో కాపురముండెను" (14:12).

లోతు "గవినియొద్ద కూర్చున్నాడు" అని ఇక్కడ వాక్యము వివరిస్తుంది. ప్రాకార నగరము యొక్క గవిని నగరములోనికి ప్రధాన గవినిగా పనిచేస్తుంది. ఈ గవిని విషయాల గూర్చి చర్చించడానికి, ఆధారం లేని మాటలు మాట్లాడేవారిని సందర్శించడానికి (కీర్తనలు 69:12), న్యాయస్థానాల విషయాలు వినడానికి మరియు వాటికి తీర్పు తీర్చడం కోసం (34:20; రూతు 4:1, 11; 2 సమూ. 15:2) మరియు వ్యాపార లావాదేవీలు (23:10) మాట్లాడుకోవడానికి ఇది సాధారణ స్థలం. లోతు గవినియొద్ద ఎందుకు కూర్చున్నాడో మనకు చెప్పబడలేదు, కాని కొంత మంది చెప్పినట్లుగా లోతు మాత్రం ఆ నగరానికి ఒక రాజకీయ నాయకుడు కాదు. వచనము 9 లోతును ఆ నగర ప్రజలు ఒక "విదేశీగా" ఏహ్యాబావంతో ఎలా చూసారో తెలియజేస్తుంది. లోతు ఆ గవిని దగ్గర ఎందుకు కూర్చున్నాడో వాక్యములో చెప్పబడలేదు గనుక ఇది ఒక ఊహగానే మిలిగిపోయింది.

**లోతు** కన్నులెత్తి యిద్దరు మనుష్యులు సమీపిస్తుండడం చూడగా, **వారిని ఎదుర్కొనుటకు లేచి సాష్టాంగ నమస్కారము చేసెను**. లోతు యొక్క కార్యము మెప్పుకోదగినది. ఎందుకంటే, అతను ఆ అపరిచితులను గుర్తించాడు అయితే ఇతరులు అలా చేయలేదు. అదనంగా, అబ్రాహాము చేసిన విధంగా (18:2) వారిని ఎదుర్కొనుటకు లోతు మాత్రమే వారికి సాష్టాంగనమస్కారం చేసెను.

**వచనము 2**. లోతు భూమిపై నుండి లేచినప్పుడు, మరోసారి అతడు దూతలను **నా ప్రభువులారా** అని పిలచి భేదమును చూపించెను (18:3 చూడండి). తరువాత అతను మరింత విజ్ఞప్తి చేత వారిని గౌరవించెను, వారు (అతని) **యింటివైపు తిరిగిరి**. ఈ ఆతిథ్యం ద్వారా, వారు (వారి) **కాళ్లుకడుగుకొని** (18:4 చూడండి) **రాత్రి వెళ్లబుచ్చి**; మరుసటి ఉదయాన లేచి వారి ప్రయాణం కొనసాగించవచ్చు.

పురాతన సాంప్రదాయం, సందర్శకులకు రాత్రివేళ పడక అందించాలని నిర్దేశించినట్లయితే, అలాటి ఆతిథ్యాన్ని తిరస్కరించడం ఆహ్వానించు వ్యక్తికి అవమానం. అందువలన, (నగర) **నడివీధులలో రాత్రి వెళ్లబుచ్చెదమని చెప్పి** మొదట అతని ఆహ్వానాన్ని దిక్కరించినప్పుడు, లోతు కొంతవరకు వెనక్కి తీసుకున్నాడు. "నడి వీధి" అనునది నగర గవిని యెద్ద ఒక పెద్ద ఖాళీ స్థలము (2 దిన. 32:6; నెహెమ్యా 8:1; ఎస్తేరు 4:6). సాధారణ పరిస్థితుల్లో, ప్రమాదమైన బహిర్గత ప్రదేశాలలో గడుపుట కంటే ఒకరి యింట్లో రాత్రి గడుపుట ఉత్తమమైనది (న్యాయాధి. 19:20–26).

**వచనము 3**. రాత్రివేళ నగరంలో ఆ అపరిచితులకు ఏమి జరుగుతుందోనని

భయపడి లోతు **పట్టువిడవకుండ ఆహ్వానించెను**; అందువలన, తన ఆహ్వానమును మన్నించి తన యింటివద్ద రాత్రి గడపాలని మిక్కిలి బలవంతం చేసెను. లోతు యొక్క పట్టు, ఆ మనుష్యులు తమ మొదటి పదకమును విడిచిపెట్టి, అతని **యింట ప్రవేసించేటట్లు** చేసింది. ఒక్కసారి వారు లోపాలకి వెళ్లగా, లోతు **విందుచేసి మరియు పొంగని రొట్టెలను కాల్చెను**.

ఈ ఒక్క ఆహార పదార్థమే పేర్కొనబడింది గనుక, కొంతమంది దీనిని పులియని రొట్టెలు కలిగిన స్వల్పాహారంగా భావించారు. అయితే, కథకుడు కొన్ని చిన్న పులియని రొట్టెలను "విందుగా" (מִשְׁתֶּה, *mishtheh*) చెప్పడం అత్యంతగా జరుగని పని. సాధారణంగా, *mishtheh* అనునది ఒక వివాహం యొద్ద విందు వేడుకను (29:22), రాజకుటుంబం చేసే యోగ్యమైన భోజనమును (1 సమూ. 25:36) లేదా ప్రఖ్యాతి అతిథులను వినోదాత్మకపరచే రాజుకు లేదా రాజుచేత ఇవ్వబడిన విందుని సూచిస్తుంది (ఎస్తేరు 2:18; 5:14).[1]

**వచనము 4**. సాధారణంగా, సాయంత్ర భోజనం తరువాత, పాల్గొనేవారు విశ్రాంతి తీసుకుంటారు. ఈ సందర్భంలో, అయితే వారు **పండుకొనక ముందు ఆ పట్టణస్థులు** వచ్చి విశ్రాంతిని భగ్నపరచారు. **సొదొమ పట్టణస్థులను** గురించి దేవదూతలు ఇప్పుడు కనుగొన్నారు. **బాలురును**, **వృద్ధులును ... నలుదిక్కుల ప్రజలందరునూ కూడివచ్చి ఆ యిల్లును చుట్టివేసిరి**. కలుపుభాష పట్టణమంతటి దుర్మార్గమును ఉద్ఘాటిస్తుంది; నిజానికి, ప్రజలందరూ వారిపైకి రాబోయే తీర్పుకు అర్హులు. అయితే, లోతు అల్లుళ్లు వారిలోలేనట్లుగా కనిపిస్తుంది (19:14 చూడండి).

**వచనము 5**. ఈ విభిన్న ప్రజలు **లోతును పిలిచి**, ఆ రాత్రి వచ్చిన మనుష్యులులను చూపించమని బలవంతం చేశారు. తదుపరి, **వారిని కూడునట్లు** వారిని వెలుపలికి తీసుకురమ్మని బలవంతం చేసెను. "కూడునట్లు" (יָדַע, *yada'*) అని బాషాంతరము చేయబడిన పదముకు అక్షరార్ధంగా "తెలుసు" అని అర్థం. సొదొమ పౌరులకు చెడు ఆలోచనలు లేవని, ఊరకే వారు ఈ అపరిచితులతో పరిచయం కోసం వచ్చారని కొంతమంది వాదించారు. ఈ ఆలోచన LXX బాషాంతరమగు *yada'* (*sunginōskō*) అంటే సాదారణ పదమైన γινώσκω (*ginōskō*), "తెలుసు" అని కాకుండా "కూడుకోవడం" లేదా "మాట్లాడుట" అను మాటలకు దగ్గరగా వస్తుంది.[2] అయితే, 19:5 మరియు న్యాయాధి. 19:22లో *yada* అను పదమునకు "ఒక వ్యక్తిని శరీర రీతిగా ఎరుగుట... (సొదొమ యొక్క)."[3] వేరే అర్థాలలో "వారితో లైంగిక సంబంధం కలిగియుండడం" (NIV; TEV; CEV; NLT) మరియు వారితో సంభోగం పెట్టుకోవడం" (NJB; NEB; REB) అని వస్తుంది.

సొదొమ మనుష్యులైన యువకులు మరియు వృద్ధులు కుడా "స్వలింగ సంపర్క సంభోగంలో" పాలుపొందేందుకు సందర్శకులను తీసుకురావాలని

బలవంతం చేయుట అవమానకరమైన దుష్టత్వముగా ఉంది.[4] ఇక్కడ మొదటసారి 13:13లో సొదొమీయుల యొక్క దుష్ట స్వభావం పూర్తిగా తెలుస్తుంది. అలాటి కార్యాలు ఎప్పుడూ క్షమించబడలేవు లేదా దేవుని ప్రజలు వాటిని చేయలేదు (18:22; 20:13; రోమా. 1:24–27, 32; 1 కొరింథీ 6:9–11; 1 తిమోతి 1:8–11; యూదా 7). అనేక ఇతర చెడు పనులు మరియు నేరాలు సొదొమ మనుష్యులు చేసియుండవచ్చు (యిర్మీయా 23:14; యెహేజ్కేలు 16:46–50), కానీ సమాజం మొత్తం యొక్క ఘోరమైన మరియు విస్తృతి స్వలింగ సంపర్కమైన వక్రబుద్ధి చివరిగా దేవుని ఉగ్రత వారిపై రావడానికి దారితీసింది.

**వచనము 6, 7.** ఈ సంఘర్షణ క్షణంలో, **లోతు** సంధానకర్తగా మారి **బయటకు** వారిదగ్గరకు వెళ్లి తన గొప్ప ధైర్యాన్ని ప్రదర్శించాడు. జనసమూహము యొక్క కోపానికి తనను తాను విశదపరచుకున్నాడు ఎందుకంటే ఆ అతిథులను రక్షించాలనే ఆశతో తన **వెనుక తలుపు వేసి అని** వాక్యములో వ్రాయబడింది. అప్పుడు వారితో ఇలా వేడుకొనెను, **అన్నలారా, ఇంత పాతకము కట్టుకొనకుడి.** “నా అన్నలారా” అను పదము అక్షరార్థంగా אַחַי (*’achay*) అను హెబ్రీ పదము నుండి వస్తుంది, కానీ ఇక్కడ వారు నిజానికి రక్త సంబంధులు అని కాదు అర్థం. అయితే, “నా స్నేహితులు” (NIV), అను మాట ఆయన వారితో ఏకంగా గుర్తించాడని సూచిస్తుంది. విషాద వ్యంగ్యం ఏమిటంటే, చాలా సంవత్సరాల క్రితం, అబ్రాహాము లోతును తన “సహోదరుడు”గా పిలిచాడు (13:8). దేవుని దీవెనలో నిలచిన తన పిన్నతండ్రి దగ్గరనుండి వేరుపడిన తరువాత, తన అన్న కుమారుడు దేవుని శాపం రాబోయే వారితో “సహోదరుడుగా” ఉండటానికి ఇష్టపడ్డాడు.

**వచనము 8.** ఇటువంటి అవినీతి సమాజంలో చాలా కాలం నివసించిన లోతు యొక్క ఆత్మీయ మనస్సాక్షి ఎంతగా దిగజారిందో చెప్పాలంటే, ఇతడు ఇప్పుడు **పురుషుని కూడని తన యిద్దరికుమార్తెలను జనసమూహానికి అప్పగించాడు.** “సంబంధాలు ఉన్నవి” అను పదము వచనము 5లో వాడబడిన *yada‘* (“know”), పదము నుండే వచ్చినది, కానీ ఇక్కడ ఇది పురుషుడు/స్త్రీ లైంగిక సంబంధాలను సూచిస్తుంది. వాక్యము నగరములోని యిద్దరి యువకులను లోతు యొక్క “అల్లుళ్లు”గా పరిగణించినప్పటికీ (19:14), వారు ప్రతిజ్ఞ అల్లుళ్లు మాత్రమే; వారికి తన కుమార్తెలతో నిశ్చితార్థం జరిగింది, కానీ పెండ్లి ఇంకా జరగలేదు (మత్తయి 1:18–25).

లోతు తన కన్య కుమార్తెలను అలాటి నైతిక హీనమైన వారికి ఎందుకు అప్పగించెనో అగోచరమైనది. మీ **మనస్సు వచ్చినట్లు వారిని చేయుడి** అని ఆయన చెప్పెను; **యిద్దరు మనుష్యులు** నా యింటి నీడను వచ్చియున్నారు గనుక **వారిని మీరేమి చేయకూడదని** చెప్పెను. కొంతమంది లోతు ప్రవర్తనను నిజమని చెప్తారు. ఎందుకంటే, అతని యింటి నీడకు వచ్చిన అతిథులను రక్షించడం అతని బాధ్యతయని పురాతన నైతిక సాంప్రదాయాలు చెప్పుచున్నాయి. అందుకే, తన

భద్రత క్రింద వారికి ఏమైనా జరిగితే, అతను బాధ్యత వహించాలి. అలాటి సంప్రదాయం లోతు ఎదుర్కొన్న గందరగోళమును ఊహించలేదు. తన కుమార్తెల శ్రేయస్సు కంటే కూడా తను అతిథిసత్కార స్థానానికి ఎక్కువ విలువనిచ్చాడు. బహుశా, ఐగుప్తులో తన ప్రాణమును రక్షించుకోడానికి తన భార్య అబ్రాహాము అర్పించడానికి చూసాడు అన్నది గుర్తుతెచ్చుకొని యుండవచ్చు (12:10–20 చూడండి). ఇతను కూడా తన అతిథులను రక్షించుటకు మరియు సొదొమ ప్రజలను సంతృప్తి పరచుటకు అదేవిధముగా చేసెను.

తన పిన్నతండ్రి కార్యాల ద్వారా దేవుడు సంతోషించలేదని మరియు ఫరో తన అంతఃపురంలోకి వేరేవాని భార్యను చేర్చుకున్నాడని తన ఇంటిపైకి తెగుళ్లను తెచ్చాడన్న మాట లోతు మరచాడు. ప్రతిదీ మేలుకరంగా ఉన్నట్లు కనిపించేసరికి, ముందుగా జరిగిన భాగమును మర్చిపోయుండవచ్చు: అబ్రాహాముకు తన భార్య తిరిగి వచ్చింది, మరియు ఫరో అతనికి పశువులను మరియు బానిసలను సమృద్ధిగా ఇచ్చెను. లైంగిక వేదింపులకు మరియు అత్యాచారము కొరకై తన యిద్దరి కుమార్తలను ఆ నైతిక హీనమైన ప్రజలకు అప్పగించడం ఒక తీవ్రమైన పొరపాటును సూచిస్తుంది. మొదట, తన కుమార్తెలకు తండ్రిగా ఉండాలని దేవుడు భావించిన దానికి తన యొక్క ఆత్మీయ మరియు నైతిక ప్రాధాన్యతలు తలక్రిందులైనాయి. తన ఖర్చుతో సంబంధం లేకుండా వారికి తన ప్రేమను మరియు కాపుదలను యిచ్చియుండాల్సింది. రెండవదిగా, తన కుమార్తెల యొక్క జీవితం మరియు సద్గుణం కంటే సొదొమ యొక్క పాపిష్టి మనుష్యుల యొక్క గౌరవానికి ఎక్కువ విలువిచ్చాడు. ఈ విధమైన లైంగిక వేధింపులకు గురియైన స్త్రీలు మానసికంగా గాని లేదా భౌతికంగా గాని బ్రతకలేరు (న్యాయాధి. 19:22–30 చూడండి).

**వచనము 9**. నీవు అవతలికి **పొమ్ము** అని సొదొమ మనుష్యులు లోతుతో కఠినముగా పలికిరి. తదుపరి వీడెవడో **పరదేశిగా వచ్చిన వాడు**, పౌరహక్కులు లేనివాడు అని చెప్పి అయన పట్ల అగౌరవమును చూపించారు. అక్షరార్ధంగా, “తాత్కాలిక నివాసం కోసం వచ్చెను” (גּוּר, *gur*) అని వాక్యము చెప్తుంది. కనానులో కరవు వచ్చినప్పుడు తప్పించుకోవడానికి ఐగుప్తులో కొంతకాలము నివసించినదానిని వివరించుటకు ఇదే క్రియా పదమును ఉపయోగించారు (12:10). పరదేశులు విదేశంలో నివసించడం శాశ్వతం కావచ్చు లేదా కొంతకాలం కావచ్చు; కానీ, వారు దాని పౌరులకు రక్తసంబంధులు కాదు గనుక వారి సంక్షేమం వారి అతిథి సత్కార్యాలు చేసేవారిపై ఆధారపడి ఉంటుంది. స్వదేశంలో జన్మించిన ప్రజల వలె అన్ని అధికారాలు అనుభవించలేరు మరియు పౌర వ్యవహారాలలో వారికి అధికారం లేదు.[5] ఈ కారణాన, ఆ జనసమూహము లోతును తిరస్కరించి స్వనీతి పరదేశిగా వచ్చి మా ప్రవర్తనపై **తీర్పరిగా** పనిచేయుటకు నీకు అధికారం లేదు అని చెప్పిరి (నిర్గమ. 2:14 చూడండి).

"తీర్పరి"గా అనువదించబడిన పదము שֹׁפֵט (*shapat*), కానీ ఈ సందర్భంలో న్యాయస్థాన నిర్ణయానికి ఎటువంటి ప్రస్తావన లేదు. బహుశా, అపరిచితుల స్వలింగ అత్యాచారమును నిషేదించేందుకు సొదొమలో ఎటువంటి చట్టం లేదు. అయితే, *shapat* యొక్క మరో అర్థం "పాలకుడు"; మరియు ప్రాచీన ప్రపంచంలో, సొదొమ వంటి ఒక నగర–రాష్ట్ర పాలకుడు (రాజు) (14:2, 17 చూడండి) దాని ప్రజలపై అత్యధిక న్యాయనిర్ణేత. NJPSV అనువాదము *shapat*కు ఈ వాక్య భాగములో ఒక మంచి భావం ఇస్తుంది, "అతడు పాలకుడు వలె ప్రవర్తిస్తున్నాడని" చెప్పి సొదొమ ప్రజలు పరదేశియైన లోతుపట్ల తమ ఆగ్రహాన్ని వ్యక్తపరచారు.

ఈ యింటికి వచ్చిన పురుషులతో లైంగిక సంబంధం పెట్టుకొనుటకంటే, తన కుమార్తెలతో సంభోగం కలిగియుడడం నైతికంగా మంచిదని చెప్పినప్పుడు సొదొమ పురుషులు ఈ బయటవాడిపై ఆగ్రహపడ్డారు. కాబట్టి వారు [ఆయనతో] **వారితోకంటే మరి భయంకరంగా ప్రవర్తిస్తారని** భయపెట్టారు, అంటే, ఆయన ఇంటిలోనికి వచ్చిన వారిపై తలపెట్టిన లైంగిక బలాత్కారము కంటే మరి ఎక్కువ బలాత్కారమును లోతుపై ప్రయోగిస్తామని భయపెట్టారు. అట్టి భయానకమైన క్షణంలో, ఆ పురుషులు **లోతును ఎక్కువ బలవంతము చేసి తన తలుపును కూడా విరుగగొట్టినంత** పని చేసారు.

**వచనము 10**. లోతుపై ఆ జనసమూహము ఆవేశపడి, తలుపు పగులగొట్టుటకు సమీపించినప్పుడు, ఆ **మనుష్యులు** (దూతలు) **లోతును రక్షించడానికి తమ చేతులు చాపెను**. వారు వెంటనే భద్రత కోసం ఆయనను ఇంటి లోపలికి తమ యొద్దకు **తీసుకొని తలుపు** వేసిరి.

**వచనము 11**. ఆ ఇంటి తలుపు పగులకొట్టే **వారిని పిన్నలు మొదలుకొని పెద్దల వరకు కనుమబ్బుకలుగచేసెను**. "కనుమబ్బు" అను పదమునకు వాడినది సాధారణ హెబ్రీ పదము కాదు עִוֵּר (*'iwwer*), కానీ, סַנְוֵרִים (*sanwerim*) ఇది మరొక సందర్భంలో పాత నిబంధన గ్రంథంలో కనిపిస్తుంది (2 రాజులు 6:18). ఇది "అక్కాడియన్ మూలపదం నుండి తీసుకొనబడింది,"[6] మరియు ఇది బాధితులను గందరగోళపరచే మరియు సమ్మోహనం చేసే ఒక తాత్కాలికమైన అంధత్వాన్ని సూచిస్తుంది తద్వారా వారు సాధారణంగా పనిచేయలేరు. ఫలితం లేకుండా ద్వారము కనుగొనడానికి గ్రుడ్డి మనుష్యులు చుట్టూ తడబడ్డారు. వ్యంగ్యంగా, లోతు యింటిలో ఉన్న మనుషులను "తెలుసుకోవాలని" తాపత్రయ పడ్డ ఈ సొదొమ మనుషులకు వారు ప్రవేశించడానికి ద్వారము ఎక్కడ ఉన్నదో కనుక్కోలేకపోయారు.

## దేవుని కరుణ ప్రదర్శించబడింది: లోతు విమోచన (19:12–22)

### వారి అల్లుళ్లకు లోతు యొక్క హెచ్చరిక (19:12–14)

**[12]అప్పుడామనుష్యులు లోతుతో– ఇక్కడ నీకు మరియెవరున్నారు? నీ అల్లుని కుమారులను నీ కుమార్తెలను ఈ ఊరిలో నీకు కలిగినవారినందరిని వెలుపలికి తీసికొని రమ్ము; [13]మేము ఈ చోటు నాశనము చేయవచ్చితిమి; వారినిగూర్చిన మొర యెహోవా సన్నిధిలో గొప్పదాయెను గనుక దాని నాశనము చేయుటకు యెహోవా మమ్మును పంపెనని చెప్పగా [14]లోతు బయటికి వెళ్లి తన కుమార్తెలను పెండ్లాడనైయున్న తన అల్లుళ్లతో మాటలాడి–లెండి, ఈ చోటు విడిచిపెట్టి రండి; యెహోవా ఈ పట్టణమును నాశనము చేయబోవుచున్నాడని చెప్పెను. అయితే అతడు తన అల్లుళ్లదృష్టికి ఎగతాళి చేయువానివలె నుండెను.**

**వచనము 12, 13. కుమారులు, అల్లుళ్లు, కుమార్తెలు** లేదా **ఎవరైనా బంధువులు** లేదా కుటుంబ సభ్యులు నగరంలో ఉన్నారా అని దూత లోతును అడిగెను. ఉపరితలంపై, దేవదూతలకు లోతు కుటుంబ సభ్యుల యొక్క సంఖ్య మరియు లింగం తెలియదనడంలో వింతగా అనిపిస్తుంది. యెహోవా కూడా వారికి ఈ వివరం గురించి తెలియపరచలేదు లేదా వాటి గురించి తెలుసుకోవడానికి వారి అతీంద్రియ శక్తిని కూడా ఉపయోగించలేదు.

ముందుగా వ్రాయబడిన విధంగా, “అల్లుళ్లు” అను పదం ఈ యువకులకు ఆధునిక పశ్చిమ సంస్కృతిలో ఖచ్చితమైన వివరణ కాదు, ఎందుకంటే లోతు కుమార్తెలు కన్యకలు అని వాక్యము చెప్తుంది. ప్రాచీన ప్రపంచంలో, యువకులకు నిశ్చితార్థం (ప్రదానం) అయినప్పుడు, వారికి వ్యక్తిగత సంబంధం లేనప్పటికీ కూడా భార్య మరియు భర్త అని పిలువబడతారు. నిశ్చితార్థం (ప్రధానం) అనేది త్వరగా సులువుగా రద్దుచేయునది కాదు. ఇది బంధించేదిగా భావించేవారు; మరియు ఒకవేళ “భర్త” పెండ్లి చేసుకోకూడదని భావిస్తే, తన “భార్యకు” పరిత్యాగ పత్రం ఇవ్వాలి (మత్తయి 1:18–25 చూడండి). ఈ రోజుల్లో చాలా మంది జంటలు పెండ్లి అయినవారిగా కలిసి ప్రజల సహకారం లేకుండా లేదా పౌరా చట్టాలను ఉల్లంఘించి అనగా నిశ్చితార్థం పట్ల పెండ్లి, మరియు లైంగిక క్రియల పట్ల నిర్లక్ష్య వైఖరితో నివసిస్తున్నారు, మరియు బైబిల్ కాలంలో ఇవి సాధ్యం అయ్యేవి కావు. ఆధునిక కాలం వరకు కూడా పశ్చిమ సమాజాలలో ఇవి కనిపించేవికావు మరియు ఇలాటి పద్ధతికి ఎప్పుడూ కూడా దేవుని ఆమోదం ఉండదు.

లోతు తన యింటిలో భద్రత ఉందని అనుకుంటే అతను తప్పుగా అర్థం చేసుకున్నాడు. ఆయనకు ఇంకా కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వారిని నగరము వెలుపలకి తీసుకు రమ్మని దూతలు అతనిని హెచ్చరించారు.

ఎందుకంటే వారు ఈ **చోటు నాశనము చేయవచ్చితిమని చెప్పారు**. సొదొమ యొక్క నాశనమునకు గల కారణము లోతుకు దేవదూతలు వివరించారు: **వారి మొర యెహోవా సన్నిధిలో గొప్పదాయెను** గనుక నగరమును **నాశనము చేయుటకు** తన దూతలను పంపెను.

**వచనము 14. తన కుమార్తెలను పెండ్లాడనైయున్న తన అల్లుళ్లతో మాట్లాడుతూ తన** యింటిని విడిచిపెడుతూ స్పందించెను. **యెహోవా ఈ పట్టణమును నాశనము** చేయబోవుచున్నాడు కాబట్టి త్వరగా విడిచిపెట్టమని వారికి చెప్పెను. ఆ రాత్రి తన యింటి వద్ద జరిగిన విశేషమైన సంఘటనను ఈ యువతలకు సంబంధించి ఉండాలి: ఆ యిద్దరి అపరిచితులు రావడం, ఆగ్రహమైన జనసమూహము, తనకు మరియు సందర్శకులకు వ్యతిరేకముగా చేసిన బెదిరింపు మరియు సొదొమ ప్రజల వలన జరిగే ఆ కిరాతక ప్రవర్తనను దేవుడు ఇక సహించలేడు.

లోతు చెప్పిన కథ ప్రకారం తన **అల్లుళ్లు** కదలింపబడలేదు ఎందుకంటే ఆయన **ఎగతాళి** చేస్తున్నాడనుకున్నారు. అది వారు తీవ్రంగా తీసుకోవడానికి హేతుబద్ధంగా ఉంది మరియు వారు దానిని ఎగతాళి అనుకొని రద్దు చేశారు. ఒక కుటుంబ నాయకునిగా లోతు ఎంత బలహీనుడో మరియు తన అల్లుళ్ల ఎదుట తనకు ఎంత తక్కువ గౌరవం ఉందో ఈ సన్నివేశం మనకు కొంత అవగాహన కలిగిస్తుంది.

ఆ యిద్దరి అపరిచితులను రక్షించుటకు తన కుమార్తెలను పెను ప్రమాదంలో ఉంచుటకు కూడ ఆశించిన దాని వలన, ఆయనపై వారికున్న కొంత గౌరవం కూడ పోయి ఉంటుంది. ఏదిఏమైనప్పటికీ, అతని హెచ్చరికను నిర్లక్ష్యపెట్టి మరియు పట్టణమును విడచుటకు సన్నాహాలు చేయలేదు.

కథనంలో ముందుగా, లోతుకు చాలా "గొర్రెల మందలు మరియు పశువులు మరియు గుడారాలు" (13:5), గొప్ప ఆస్తులు (13:6), మరియు చాలా "పశువుల కాపరులు" (13:7, 8) ఉన్నారని రచయిత విశదపరచాడు; అయితే, ప్రమాద సమయంలో, ఈ మనుష్యుల పట్ల మరియు వారి కుటుంబం పట్ల అతడు శ్రద్ధ చూపలేదు. ఆయన వారిని గూర్చి దూతలకు చెప్పలేదు, నాశనము నుండి తప్పించుకొనుటకు రాబోయే నాశనం గూర్చి కూడా చెప్పలేదు. తన పిన్నతండ్రి అయిన అబ్రాహాము వలన దేవుడు తనను ఎంతగా దీవించెనో లేక తన విశ్వాసమును గూర్చి లోతు ఈ సేవకులకు చెప్పలేదనుట సాధ్యమేనా? అతని నిర్లక్ష్య ధోరణి వలన లేక వారితో సరిగా ప్రవర్తించకపోవడం వలన వారు తమ యజమానుని పట్ల గౌరవమును కోల్పోయారా? పట్టణంలో నివసించాలనే ఆయన కోరిక, కనీసం వారి దృష్టిలో, ఆయన దుష్ట సొదొమ యొక్క ఆకర్షణకు లొంగిపోయెనని సూచిస్తుందా? ఏదియేమైనప్పటికీ, తన కుటుంబంపై, అల్లుళ్లపై లేక సేవకులపై నీతివిషయమై ఎలాంటి ప్రభావితం చూపని విషాద వ్యక్తిగా లోతు

చూపించబడ్డాడు.

## లోతు సోయరుకు తప్పించుకొనిపోవుట (19:15–22)

**[15]తెల్లవారినప్పుడు ఆ దూతలు లోతును త్వరపెట్టి– లెమ్ము; ఈ ఊరి దోషశిక్షలో నశించిపోకుండ నీ భార్యను ఇక్కడనున్న నీ యిద్దరు కుమార్తెలను తీసుకొని రమ్మని చెప్పిరి. [16]అతడు తడవు చేసెను. అప్పుడు అతనిమీద యెహోవా కనికరపడుటవలన ఆ మనుష్యులు అతనిచేతిని అతనిభార్య చేతిని అతని యిద్దరి కుమార్తెల చేతులను పట్టుకొని వెలుపలికి తీసుకొనివచ్చి ఆ ఊరి బయటనుంచిరి. [17]ఆ దూతలు వారిని వెలుపలికి తీసుకొని వచ్చిన తరువాత ఆయన– నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము, నీ వెనుక చూడకుము. ఈ మైదానములో ఎక్కడను నిలువక నీవు నశించిపోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని చెప్పగా లోతు– ప్రభువా ఆలాగు కాదు. [18]ఇదిగో నీ కటాక్షము నీ దాసుని మీద వచ్చినది; [19]నా ప్రాణము రక్షించుటవలన నీవు నా యెడల కనుపరచిన నీ కృపను ఘనపరచితివి; నేను ఆ పర్వతమునకు తప్పించుకొని పోలేను; ఈ కీడు నాకు సంభవించి చచ్చిపోవుదునేమో [20]ఇదిగో పారిపోవుటకు ఈ ఊరు సమీపములో ఉన్నది, అది చిన్నది, నన్నక్కడికి తప్పించుకొని పోనిమ్ము. అది చిన్నది గదా, నేను బ్రదుకుదునని చెప్పినప్పుడు [21]ఆయన– ఇదిగో నీవు చెప్పిన ఈ ఊరు నాశనము చేయను. ఈ విషయములో నీ మనవి అంగీకరించితిని; [22]నీవు త్వరపడి అక్కడికి తప్పించుకొని పొమ్ము; నీ వక్కడ చేరువరకు నేనేమియు చేయలేననెను. అందుచేత ఆ ఊరికి సోయరు అను పేరు పెట్టబడెను.**

**వచనము 15.** తెల్లవారినప్పుడు, **ఆ దూతలు లోతును త్వరపెట్టి** (అతని) **భార్యను, కుమార్తెలను రాబోవుతున్న శిక్ష** (עָוֹן, *'awon*) నుండి తప్పించుకొనుటకు పట్టణము బయటకు తీసుకుపొమ్మని చెప్పెను. *'awon* అను హెబ్రీ పదమును "పాపము," "దోషము" లేదా "అపరాదము" అని కూడా అనువదించవచ్చు; అందుచేత, సందర్భము బట్టి కారణం మరియు ప్రభావం కలిగిన ద్వంద అర్థాలు ఉన్నాయి. ఈ వ్యాసంలో, పాపకార్యాములు సూచించబడలేదు గాని సొదొమ యొక్క దుష్ట క్రియల ద్వారా వచ్చే పరిణామాలు సూచించబడ్డాయి – అనగా దేవుని నుండి "శిక్ష".[7] సొదొమ యొక్క దుర్మాగపు గిన్నె నిండినదని, మరియు దేవుడు ఇకపై శిక్ష పడుతుందనే భయం లేకుండా పాపము చేస్తున్న ప్రజల ప్రాంతమును లేదా నగరమును సహించలేడని దూతలు హెచ్చరించారు. సొదొమ యొక్క పాపము, యోర్దాను లోయలో అన్ని చోట్ల ఉన్న దుష్టత్వమునకు సూచనగా కూడ ఉంది. ప్రాంతమంతటిపై నాశనం వస్తుంది ఎందుకంటే ఆ ప్రాంతపు ప్రజలు చెడ్డ మరియు హీనమైన పాపముల నుండి మలుపు తిరగనివారిగా ఉన్నారు.

**వచనము 16**. అయితే, లోతు పట్టణమును విడిచిపెట్టుటకు **సంకోచించెను.** అప్పుడు దేవదూతలు **అతనిచేతిని, అతనిభార్య చేతిని అతని యిద్దరి కుమార్తెల చేతులను పట్టుకొనెను**; దేవదూతలు దాదాపు వారిని సొదొమ నుండి బయటకు ఈడ్చుకొచ్చారు అన్నట్లు అనిపిస్తుంది. లోతు మరియు అతని కుటుంబము వారిపై రాబోయే శిక్షను గూర్చు హెచ్చరించిబడినప్పుడు త్వరగా ప్రతిస్పందించాల్సింది, కాని కొన్ని కారణాలవల్ల వారు ఆలస్యం చేసారు. వారు విచారకరమైన నగరము యొక్క ఘోరమైన దుష్టతనములో పాలుపొందుకోన్నప్పటికి, సొదొపైమ వారికి ఒక తీవ్రమైన ఆకర్షణ ఉన్నందున దేవదూతలు వారిని ఆ పట్టణము విడువమని బలవంతం చేసెను. లోతు మరియు అతని కుటుంబము ఒక సురక్షితమైన ప్రదేశమునకు పారిపోవుటకు ఎందుకు కష్టంగా ఉన్నదో బైబిల్ వాఖ్యాత వివరించలేదు. కేవలం అతనిమీద **యెహోవా కనికరపడుటవలన దేవదూతలు అతనిని ... ఆ ఊరి బయటనుంచిరి** అని చెప్పెను.

**వచనము 17**. దేవదూతలు లోతును మరియు అతని కుటుంబమును నగరము నుండి బయటకు తెచ్చినప్పుడు, వారిలో **ఒకరు** ఇలా చెప్పారు, **నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము.** వచనము 17 నుండి 22 వరకు "పారిపొమ్ము" అనే పదము ఐదు సార్లు ఉపయోగింపబడింది. ఈ కుటుంబం ఇప్పటికీ పూర్తిగా సొదొమను తక్షణమే విడిచిపెట్టాలనే అవసరాన్ని ఒప్పుకోలేకపోయిరి. తరచు వ్యతిరేకించిన లోతు కుటుంబానికి మరియు విషమించిన పరిస్థితిని గూర్చి గుర్తుచేసిన దేవదూతలకు మధ్య తలంపులకు సంబంధించిన పోటి జరిగింది. తరువాత, ఈ మాజీ సొదొమ నివాసులకు సందేహించవద్దని లేదా వెనుక చూడవద్దని చెప్పబడెను. ఈ లోయలో (כִּכָּר, *kikkar*) లేదా "మైదానము"లో ఎక్కడను నిలుచుటకు వారు ప్రయత్నించరాదు.

13:10లో, ఈ ప్రదేశము "యొర్దాను లోయగా" చెప్పబడింది. ద్వితీ. 34:3 ప్రకారముగా, యెరికో నుండి సోయరు, మృత సముద్రముకు దక్షిణముగా ఉంది. దేవదూతల హెచ్చరిక, సొదొమపై వచ్చే తక్షణ విధ్వంసం దానిని దాటి వేరే నగరాలపైన కూడా వస్తుందని సూచిస్తుంది. అందుచేత, సుదూర ప్రాతనగరంలో ఆగడం సురక్షితం కాదు. వారు తూర్పున నున్న **మోయాబు పర్వత** (ఇది మృత సముద్రంపై సుమారు మూడు వేల అడుగుల పెరుగుతుంది) ప్రదేశములోనికి **తప్పించుకోవాలి** లేదా వారు కొట్టుకుపోతారు.

**వచనములు 18, 19**. ఆ ప్రాంతమును పూర్తిగా విడిచిపెట్టాలనే ఆలోచనను లోతు మరలా భంగపరచెను. ఆయన దేవదూతల ఆజ్ఞను ఈ విధంగా చెప్తూ వ్యతిరేకించెను, **ప్రభువా ఆలాగు కాదు**. అప్పుడు దేవదూతలు తన **ప్రాణమును రక్షించాలని** చేస్తున్న ప్రయత్నానికి దిగ్భ్రాంతిగా అతను ఒక విరుద్ధ ప్రతిపాదనతో కొనసాగించెను. వారి దైవిక సూచనలను తరచుగా ఎదురించెను. అతను వారి దృష్టిలో దయ (חֵן, *chen*), లేదా "కృప"[8] నొందినవానిగా (చూడండి 6:8; నిర్గమ.

33:12) ఉన్నానని అతని కృతజ్ఞతను వ్యక్తపరచెను. తన (అతని) ప్రాణమును రక్షించుటలో గల కృపను (ד֫סֶח, *chesed* "మంచితనము, దయ"[9]) గూర్చి కృతజ్ఞత కలిగియున్నాడు. అదే సమయంలో, దేవదూతల యొక్క విజ్ఞప్తిని పర్వతములు దూరముగా ఉన్నవని చెప్పి వ్యతిరేకించెను. పర్వతముల దగ్గరకు తప్పించుకొని పోవడం కష్టంగా ఉంటుందని భయపడ్డాడు. ఎందుకంటే కీడు అతినికి సంభవిస్తుందేమో మరియు దానికి ఫలితంగా చచ్చిపోతానేమో అని భయపడ్డాడు.

**వచనము 20**. వారు **చిన్నగా మరియు తప్పించుకొని పోవుటకు సమీపములో ఉన్న ఒక నగరమును** సమీపించుచుండగా, అతను తన ప్రాణమును **రక్షించుకొనుటకు అక్కడకు** తప్పించుకొని పోనిమ్ము అని వేడుకొనెను. తక్షణ సొదొమ నాశనము పొంచియుండగా, లోతు తను వెళ్లవలసిన సరియైన మార్గమును గూర్చు దేవదూతలతో వాదిస్తూ సమయమును వెచ్చించెను. సొదొమ విడిచిపెట్టుటలో సంకోచించిన తరువాత, సురక్షితముగా నుండుటకు సుదూర పర్వతములకు వెళ్లుటకు సమయము తక్కువగా ఉన్నదని చెప్పెను.

**వచనము 21**. అబ్రాహాము యొక్క తిరుగుబాటు స్వభావం కలిగిన బంధువును రక్షించుట బహు కష్టమాయెను! ఆయన విధేయత చూపడానికి సంశయించినను మరియు దేవదూతల హెచ్చరికలను వ్యతిరకించినను, దయతో దేవదూతలు ఆయన విజ్ఞాపనకు ఒప్పుకొనెను. లోతును పర్వతములకు వెళ్లిపోమని ఆజ్ఞాపించినప్పుడు, యొర్దాను లోయలోనున్న అన్ని నగరములను నాశనము చేస్తానని దేవుడు ప్రతినిధి తన ప్రణాలికను **సవరించెను. లోతు ఆశ్రయం పొందిన ఊరును నాశనము చేయనని దూత వాగ్దానము చేసెను.**

ఈ సంఘటనలో లోతు విజ్ఞాపన, 18వ అధ్యాయములో అబ్రాహాము చేసిన విజ్ఞాపనను పోలి ఉన్నది. మునపటి కథనములో పితరుని విజ్ఞాపనకు ప్రతిస్పందనగా, దేవుడు సరిపడినంతమంది నీతిమంతులు ఉంటే సొదొమ నివాసులందరిని నాశనము చేయనని సమ్మతించెను. ఈ కథనంలో, లోతు యెహోవా దూతలను యొర్దాను లోయలోనున్న అన్ని పట్టనములకు వచ్చే నాశన కార్యము నుండి వెనుకకు మళ్లుటకు వారిని ఒప్పించెను. ఎందుకంటే, అతను ఆతురముగా పర్వతాలలో ఆశ్రయం తీసుకొనక్కర్లేదు అనుకున్నాడు. లోతు దివ్య సూచనలపై వాదించుటలో సమయమును దుర్వినియోగపరచకుండా ఉంటే అతనికి పర్వతమునకు పారిపోవుటకు తగినంత సమయం ఉందని దేవదూత చెప్పడానికి మొగ్గుచూపెను.

**వచనము 22**. యెహోవా యొక్క కరుణ విజయవంతమైనది, మరియు ఆ నగర ప్రజలు దేవుని తీర్పు నుండి తప్పించబడ్డారు (యాకోబు 2:13 చూడండి). దూతలలో ఒకరు లోతుకు నీవు త్వరపడి అక్కడికి **తప్పించుకొనిపొమ్ము; నీ వక్కడ చేరువరకు నేనేమియు చేయలేనని** చెప్పెను.

వచనము అప్పుడు ఇలా వివరిస్తుంది, **అందుచేత ఆ ఊరికి సోయరు అను**

**పేరు పెట్టబడెను.** NIVలో ఇది కుండలీకరణ ప్రకటనగా ఉంది: "(అందుచేత పట్టణము సోయరుగా పిలివబడింది.)" పేరు అనేది ఒక పద నాటకం ఎందుకంటే "సోయరు" అంటే "చిన్నది" (19:20 చూడండి). ఈ స్థలము, మృత సముద్రమునకు దక్షిణముగా, మోయాబు పర్వత పీఠభూమి మార్గంలో ఉన్నది.

## దేవుని తీర్పు ముగియబడింది (19:23–29)

**23లోతు సోయరుకు వచ్చినప్పుడు ఆ దేశమున సూర్యుడు ఉదయించెను.**
**24అప్పుడు యెహోవా సొదొమమీదను గొమొఱ్ఱామీదను యెహోవా యొద్ద నుండి గంధకమును అగ్నిని ఆకాశమునుండి కురిపించి 25ఆ పట్టణములను ఆ మైదానమంతటిని ఆ పట్టణములలో నివసించినవారినందరిని నేల మొలకలను నాశనము చేసెను 26అయితే లోతు భార్య అతని వెనుకనుండి తిరిగి చూచి ఉప్పు స్తంభమాయెను 27తెల్లవారినప్పుడు అబ్రాహాము లేచి తాను యెహోవా సన్నిధిని నిలిచినచోటికి వచ్చి 28సొదొమ గొమొఱ్ఱాల తట్టును ఆ మైదానపు ప్రదేశము యావత్తును చూడగా అదిగో ఆ ప్రదేశపు పొగ ఆవము పొగవలె లేచుచుండెను.**
**29దేవుడు ఆ మైదానపు పట్టణములను పాడుచేసినప్పుడు దేవుడు అబ్రాహామును జ్ఞాపకము చేసికొని, లోతు కాపురమున్న పట్టణములను నాశనము చేసినప్పుడు ఆ నాశనముమధ్యన లోతు నశించకుండ అతని తప్పించెను.**

**వచనము 23.** ఈ వచనము ఒక సంధి వలె పనిచేస్తుంది. దీనిని మునుపటి రచనా పరిచ్ఛేదమునకు (19:15–22) ముగింపుగా అర్థము చేసుకొనవచ్చు, సురక్షితముగా **లోతు సోయరుకు** చేరుకొనెను అని నివేదిస్తుంది (RSV; NRSV చూడండి). మరో విధంగా, ఇది ఈ భాగమునకు (19:23–29) ప్రారంభంగా కూడా చెప్పబడుతుంది, సొదొమ గొమొఱ్ఱాల నాశన సమయమును (ఆ దేశమున **సూర్యుడు ఉదయించినప్పుడు**) సూచిస్తుంది.[10] NASBతో సహా అనేక వెర్షన్లలో తదుపరి ఆలోచనను సమర్థిస్తాయి.

**వచనము 24.** దేవుడు దేవదూతలు లోతుతో చేసిన వాగ్దానమును గౌరవించెను మరియు అబ్రాహాము యొక్క అన్న కుమారుడు సోయరుకు సురక్షితముగా చేరుకునే వరకు దుష్ట పట్టణముల యొక్క నాశనము ప్రారంభం కాలేదు. **అప్పుడు యెహోవా సొదొమమీదను గొమొఱ్ఱామీదను యెహోవా యొద్ద నుండి గంధకమును అగ్నిని ఆకాశమునుండి కురిపించెను.** "గంధకము" మరియు "అగ్ని" అనునవి וָאֵשׁ גָּפְרִית (*gaprith wa'esh*) అని ప్రముఖంగా చెప్పబడినప్పటికీ, హెబ్రీ భాషలో ఒక మంచి అనువాదం "మండుచున్న గంధకము" లేదా "గంధకపు అగ్ని."

దేవుడు ఇది ఎలా తీసుకొని వచ్చెను? ఒక ఆమోదమైన సిద్ధాంతం ఏంటంటే,

అతను వేడి వాయువులు, గంధకము మరియు తారు (తారు బొయ్యి లేదా తారు 14:10 చూడండి) కలిగించే ఒక శక్తివంతమైన భుకంపమును ఉపయోగించెను తద్వారా భూమి యొక్క హింసాత్మక ప్రకంపనల వల్ల పగుళ్ల ద్వారా గాలిలోకి బయటకు చిమ్ముతాయి.[11] అతను లోయయందంతట వాయువులను మండించుటకు మరియు తారును వినాశనం కొరకు మండించుటకు ఒక మెరుపును ముందుగా పంపియుండవచ్చు.[12]

**వచనము 25.** యెహోవా కొన్ని ద్వితీయ సహజ శక్తులను ఉపయోగించియుండినప్పటికీ, ఇది ఆయన దైవ శక్తి వల్ల సొదొమ **మీదను మరియు గొమొఱ్ఱా మీదను, ఆ మైదానమంతటిని** మరియు ఆ **పట్టణములలో నివసించిన వారినందరినీ నాశనము చేసెను.** నేల మొలకలు కూడా అగ్నిలో కాలి బూడిదగా మారెను.

**వచనము 26.** ఆ ప్రాంతములో నున్న నివసులందరిలో, వినాశనము నుండి తప్పించుకున్నవారు సోయరులో నున్న లోతు మరియు ఆయన కుమార్తెలు మాత్రమే. లోతు **భార్య** నశించింది ఎందుకంటే వారు పారిపోతున్నప్పుడు, అతని **వెనుకనుండి తిరిగి చూచి** 17వ వచనములో ఆదేశించినదానికి విరుద్ధంగా ఒక తీవ్రమైన తప్పును చేసింది. తన ఇంటిపై చివరిగా దృష్టిని పెట్టడానికి సంకోచించి, సురక్షితమైన సోయరుకు చేరుకోకుండా నాశనము చేయబడి **ఒక ఉప్పు స్తంభమాయెను.** "తీర్పు సందర్భంలో" ఉన్నటువంటి ఈ వివరణ "వెనుతిరిగిన వారి గతి ఇంతేనని ఒకే చిత్రంలో సంగ్రహింపబడింది (హెబ్రీ. 10:38, 39; లూకా 17:31–33)."[13]

లోతు భార్య మండుతున్న పేలుడులో నశించి, మృత సముద్రము యొక్క నైరుతి అంచున ఉన్న ఉప్పు నిక్షేపాలతో సహా అక్కడ కురిసిన వ్యర్థ పథార్థాలు ఆమెను కప్పెను అని కొంతమంది అంటారు. ఒక ఉప్పు పర్వతం అక్కడ ఉంది, అది సుమారు తొమ్మిది మైళ్ల పొడవు మరియు ఒక మైలు వెడల్పు కలది. అది సొదొమ పర్వతముగా పిలువబడింది మరియు అది ఉప్పు గోపురాలను–ప్రధానంగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భూమిలో నుండి ఎగదోసె ధూళితో కలసిన సోడియం క్లోరైడ్ (పట్టిక ఉప్పు), మిశ్రమాన్ని కలిగి ఉంటుంది. ఇది కొన్ని ఉప్పు స్తంభాలను మరియు వింతైన నిర్మాణాలను కలిగియుంది మరియు వీటిలో ఒకటి కంటే ఎక్కువ లోతు భార్యగా పరిశీలకులు అన్వయించారు.

విస్డం ఆఫ్ సోలమన్ అను అపోక్రిఫా పుస్తకంలో, (క్రీ.పూ. మొదటి శతాబ్దం నుండి), రచయిత లోతు సమయంలో జరిగిన వినాశనం గురించి మాట్లాడుతూ అది మృత సముద్ర ప్రాంగణమును "ధూమపాన బంజర భూమిగా" మార్చెను అని చెప్పెను. అప్పుడు అతను "ఉప్పు స్తంభము ఒక అవిశ్వాసి ఆత్మకు స్మారక చిహ్నంగా నిలబడింది అని చెప్పాడు."[14] అదే విధంగా, క్రీ.శ. మొదటి శతాబ్దంలో Josephus ఈ "ఉప్పు స్తంభమును" చూశానని చెప్పాడు; తదుపరి సందర్శకులు

గమనించడానికి ఉప్పు స్తంభము ఇంకా అక్కడే ఉందని చెప్పాడు.[15] ఈ రోజుల్లో కూడా సొదొమ పర్వతమును సందర్శించే పర్యాటకులు కొన్ని రహస్య ఉప్పు స్తంభాలను మరియు నిర్మాణాలను పరిశీలించినప్పటికీ కూడా వాటిలో ఏదొకటిని లోతు భార్యగా గుర్తించే ఉదంతం మరియు వ్యాఖ్యలకు మద్దతుగా ఎటువంటి ఆధారం లేదు.

**వచనము 27**. ఈ సమయంలో, కథనంలో **అబ్రాహాము** మరలా కనిపిస్తారు. **తెల్లవారినప్పుడు అబ్రాహాము** లేచి మరియు సుమారు మూడు మైళ్లు ప్రయాణము చేసి తాను యెహోవా సన్నిధిని నిలిచియున్న చోటికి వచ్చెను (18:22).

**వచనము 28. ఆయన పట్టణముల తట్టును** మరియు **యోర్దాను మైదానపు ప్రదేశము యావత్తును చూడగా అదిగో ఆ ప్రదేశపు పొగ ఆవము పొగవలె లేచుచుండెను**. నాశనమైన ప్రదేశము నుండి పెరుగుతున్న పొగను అతను చూసెను. "కొలిమి" అను మాట యొక్క పదము כִּבְשָׁן (*kibshan*), కుండలను కాల్చుటకు ఒక తీవ్రమైన వేడి అవసరమయ్యే ఒక బట్టీని సూచిస్తుంది.[16] ఈ బంజర భూమిని చూసి, దేవునిని లోతు వేడుకొన్నప్పటికీ కూడా లోతు మరియు అయన కుటుంబము, ఆ ప్రాంతంలోనున్న ప్రజలందరూ ఆ భయంకర అగ్నిలో కాలిపోయారు అని అబ్రాహాము అనుకొని యుండవచ్చు. అలా జరగలేదని బైబిల్ రచయితకు తెలిసినప్పటికీ, తన అన్న కుమారుడు క్షేమంగా ఉన్నాడని అబ్రాహాముకు తెలుసో లేదో మనకు వాక్య భాగము చెప్పుట లేదు.

**వచనము 29**. ఈ విభాగం అప్పటికే కథకుడు పూర్తిగా అనుబంధపరచిన కథకు సారంశంతో ముగిసింది. ఇది అబ్రాహాము 18:23–33లో అడిగిన ప్రశ్నలకు సమాధానమును ఇస్తుంది. నీతిమంతుల తరుపున అబ్రాహాము వేడుకున్నది విలువైనది. దేవుడు ఆ మైదానపు పట్టణములను పాడుచేసినప్పుడు, ఆయన **అబ్రాహామును జ్ఞాపకము** చేసికొని, **ఆ నాశనముమధ్యన లోతు నశించకుండ అతనిని తప్పించెను** అని వాక్యము చెప్తుంది. అబ్రాహామును జ్ఞాపకము చేసికొనుటలో, దేవుడు లోతును జ్ఞాపకము చేసికొనెను. అన్న కుమారుడు మరియు ఆయన కుమార్తెలను తప్పించెను. ఎందుకంటే, పితరుడు నీతిమంతులను తప్పించమని యెహోవాను వేడుకొనెను. అయితే, ఇది లోతు యొక్క నీతిని బట్టి కాదు కాని అబ్రాహామును బట్టి దేవుడు లోతుకు మరియు అయన కుంటుంబమునకు కరుణను చూపించెను. వారి గురించి వేడుకొనుటలో, వారు నివసించిన **పట్టణములను** "నాశనము చేసినప్పుడు" వారిని రక్షించుటకు ఒక అవకాశమును ఇచ్చెను.

29వ వచనము దేవుడు అబ్రాహాము యొక్క సమస్యాత్మక గుండె ఉధృతిని ప్రశాంత పరచుటకు తన అన్న కుమారుడు క్షేమముగా ఉన్నాడని తెలియపరచుటను సూచించవచ్చు. వాక్యము ప్రత్యేకించి దీనిని మాత్రం

సుచించదు, అయితే 19:30–38లో గల తన కుమార్తెలతో అగమ్యాగమనము కథనం తరువాత లోతు కథ నుండి అదృశ్యమయ్యాడు మరియు తరువాత ఆదికాండములో ఇంకా ఎక్కడా కూడా కనబడడు.

## తన కుమార్తెలతో లోతు యొక్క అగమ్యాగమనము (19:30–38)

**30లోతు సోయరులో నివసించుటకు భయపడి, తన యిద్దరు కుమార్తెలతో కూడ సోయరునుండి పోయి ఆ పర్వతమందు నివసించెను. అతడును అతని యిద్దరు కుమార్తెలను ఒక గుహలో నివసించిరి. 31అట్లుండగా అక్కతన చెల్లెలితో– మన తండ్రి ముసలివాడు; సర్వలోకమర్యాద చొప్పున మనతో పోవుటకు లోకములో ఏ పురుషుడును లేడు. 32మన తండ్రికి ద్రాక్షారసము త్రాగించి అతనితో శయనించి మన తండ్రివలన సంతానము కలుగజేసికొందము రమ్మని చెప్పెను. 33ఆ రాత్రి వారు తమ తండ్రికి ద్రాక్షారసము త్రాగించిన తరువాత అతని పెద్దకుమార్తె లోపలికి వెళ్లి తన తండ్రితో శయనించిచెను. కాని ఆమె ఎప్పుడు శయనించెనో యెప్పుడు లేచిపోయెనో అతనికి తెలియలేదు. 34మరునాడు అక్క తన చెల్లెలిని చూచి–నిన్నటి రాత్రి నా తండ్రితో నేను శయనించితిని; ఈరాత్రి అతనికి ద్రాక్షారసము త్రాగించిన తరువాత నీవు లొపలికి వెళ్లి అతనితో శయనించుము; ఆలాగున మన తండ్రివలన సంతానము కలుగజేసికొందుమని చెప్పెను. 35ఆ రాత్రియు వారు తమ తండ్రికి ద్రాక్షారసము త్రాగించిరి. అప్పుడా చిన్నది లేచి అతనితో శయనించెను. ఆమె యెప్పుడు శయనించెనో యెప్పుడు లేచిపోయేనో అతనికి తెలియలేదు. 36ఆలాగున లోతు యొక్క యిద్దరు కుమార్తెలు తమ తండ్రివలన గర్భవతులైరి. 37వారిలో పెద్దది కుమారుని కని వానికి మోయాబను పేరు పెట్టెను. అతడు నేటివరకు మోయాబీయులకు పితరుడుగా ఎంచబడును. 38చిన్నది కూడాకుమారుని కని వానికి బెన్నమ్మి అను పేరు పెట్టెను. అతడు నేటివరకు అమ్మోనీయుల పితరుడుగా ఎంచబడును.**

**వచనము 30.** సొదొమ మరియు గొమొఱ్ఱా వినాశనము తరువాత, **లోతు** మరియు మిగిలియున్న తన కుటుంబసభ్యులు అనగా ఆయన **యిద్దరు కుమార్తెలు** తమకొరకు ఒక క్రొత్త జీవితమును ప్రారంభించాలి. లోతు యొక్క విజ్ఞాపన ప్రకారముగా వారు నివసించడానికి **సోయరు** పట్టణమును నాశనము నుండి తప్పించెను. అయితే, వారు ఈ దైవ నియమాన్ని ఒక సమస్యగా భావించి, వారు తమ సొంత ప్రణాళికలను చేసుకున్నారు.

లోతు సొదొమను విడిచిపెట్టే సమయంలో దూతలను భంగపరిచి తనను సురక్షితమైన సోయరు పట్టణమునకు వెళ్లనిమ్మని దూతలను వేడుకొనిన తరువాత, వారు మొదట ఇచ్చిన ఆదేశమును గైకొనుటకు పూనుకొనెను. కొన్ని

వివరించలేని కారణాలవల్ల, అతను తన మనస్సును మార్చుకొని **పర్వతమందు నివసించెను**. సోయరులో నివసించుటకు అతను ఎందుకు **భయపడెనో వాక్యము బహిర్గతం చేయలేదు గాని ఏకాంతమైన ఒక గుహలోతన యిద్దరి కుమార్తెలతో** నివసించుటను కోరుకొనెను. సోయరు ప్రజలు తాను మరియు తన కుమార్తెలు శపించబడినవారని మరియు విస్తృతమైన వినాశనం వీరి ద్వారానే ఆ ప్రాంతంపై వచ్చిందని వారిని నిరాకరించారా? సోయరు ప్రజలు వారికి హాని కలిగిస్తారని లేదా యెహోవా ఉగ్రత ఆ ప్రదేశంపై కూడా రావచ్చని లోతు భయపడ్డాడా?

వాక్యము ఈ ప్రశ్నలకు సమాధానము ఇవ్వలేదు కాని లోతు తరచుగా చెడ్డ నిర్ణయాలను తీసుకున్నట్లుగా కనిపిస్తుంది. మనుగడకు తాత్కాలికంగా మరియు చాలా కష్టతరంగా ఉత్తరాన ఉన్న బంజరు గుహలోకి వెళ్లుటకంటే, అతను అబ్రాహాము వలె విధేయత చూపి తనతో కూడా జీవనోపాధి కొరకు మరియు ఆశ్రయం కొరకు పశ్చిమ ప్రక్కకు ఎందుకు వెళ్లలేదు? నిశ్చయంగా, తన పిన్న తండ్రి కొన్ని సంవత్సరాలుగా వేరుగా ఉన్న తనని సంతోషంతో ఆహ్వానిస్తాడని తెలుసు. అబ్రాహాము ఆ సమయానికి చనిపోయుంటాడని లోతు అనుకున్నప్పటికీ, తనను మరియు సొదొమ ప్రజలను తూర్పు నాలుగు రాజుల (అధ్యాయము 14 చూడండి) చేతిలో నుండి విడిపించి తమపై పితరుడు చూపిన దయను గుర్తుతెచ్చుకొనుండవచ్చు. అబ్రాహాము ప్రజలు ఖచ్చితంగా ఆయన జ్ఞాపకార్థంగా తన అన్న కుమారుడు లోతుకు అతని కుమార్తెలకు ప్రేమను చూపించి ఆశ్రయం కల్పించియుంటారు. లోతు యొక్క నిర్ణయమును ఏది రూపొందించినప్పటికీ, యోర్దాను లోయకు తూర్పున ఉన్న గుహలో విషాద కథ పునః ప్రారంభమౌతుంది.

**వచనము 31**. అక్క (తన) చెల్లెలితో, **మన తండ్రి ముసలివాడు; సర్వలోకమర్యాద చొప్పున మనతో పోవుటకు లోకములో ఏ పురుషుడును లేడు** అని చెప్పు సమయానికి లోతు మరియు అతని కుమార్తెలు ఆ గుహలో ఎంత కాలం నివసించారో ఈ కథనం మనకు చెప్పుట లేదు. ఈ వాక్యములో "లోకము" అనే పదము చాలాసార్లు ఈ విధంగా తప్పుగా అర్థంచేసుకోబడుతుంది–లోతు యొక్క పెద్దకుమార్తె, తన తండ్రే ఈ ప్రపంచమంతటిలో నివసిస్తున్న పురుషుడని అనుకున్నది. ఈ అనువాద ప్రకారముగా, తనకు మరియు తన సహోదరికి భర్తలను కనుగొనే అవకాశాన్ని మరియు భూమిని జనసాంద్రించుటలో వేరే మార్గము లేదు.

אֶרֶץ (*'erets*) అను హెబ్రీ పదము ప్రపంచం మొత్తాన్ని సూచిస్తుంది, మరియు 31వ వచనములో దీనికి మేలైన అనువాదం "దేశములో," అనగా "ఈ ప్రాంతములో" లేక "చుట్టుప్రక్కల." భూమియందంతట అనే శాబ్దార్థం ఉండకూడదు ఎందుకంటే సోయరులో నివసించే ప్రజలు తప్పించబడ్డారు. అదనంగా, దేవదూతల చేత చెప్పబడిన నాశన భయము సొదొమ మరియు యోర్దాను పట్టణములకు

మాత్రమే వర్తిస్తుంది గనుక లోతు కుమార్తెలు లోకములో జనమంతటిని తుడిచిపెట్టేసిందని అనుకొనుటకు ఏ కారణము లేదు.

**వచనము 32**. పెద్దకుమార్తె, తన పితరుడు మునుపటి సంఘటనలలో చేసిన విధముగా, తప్పు నిర్ణయమును తీసుకొనెను: ఆమె తన సహోదరితో ఈ విధముగా అనెను, (వారి) **తండ్రికి ద్రాక్షారసము త్రాగించి తద్వారా అతను మత్తులో** ఉంటాడు (9:20, 21). తరువాత, అతను త్రాగిన మైకములో ఉండగా, ఆమె **ఆయనతో శయనించి** (లైంగిక సంబంధాలకు సభ్యోక్తి) (తమ) తండ్రి ద్వారా (తమ) **సంతానమును కలుగజేసికొందమని** చెప్పెను. వారు నిరాశగా ఉన్న పరిస్థితులలో వారి ఉద్దేశాలు గౌరవనీయంగా ఉన్నవని కొంతమంది నిర్దిష్టపరచినప్పటికీ, 2:18–24లో ఇవ్వబడిన వివాహమునకు అత్యధిక వీక్షణ మరియు తదుపరి మోషే ధర్మశాస్త్రంలో (లేవీ. 18:6) అగమ్యాగమనమునకు గల శిక్షావిధిని ఈ కార్యాలు సమర్థించలేవు. అంతేకాక, ఈ ప్రణాళికను మోసే మార్గాలు దుఃఖకమైనవి ఎందుకంటే మోసము మరియు మాయవంచన వాటిలో ఇమిడియున్నాయి. ఈ సహోదరీలు వారు చేసేది తప్పని అర్థం చేసుకున్నారు ఎందుకంటే ఆయనతో లైంగిక సంబంధం కలగడం కోసం వారి తండ్రిని యుక్తితో మత్తులో ఉంచారు. అయితే, ఈ విషయంలో లోతును పూర్తిగా నివారించకూడదు. అతని కుమార్తెలకు తన తండ్రి ద్రాక్షారసములో అతిగా త్రాగే అవకాశం ఉందని వారికి స్పష్టముగా తెలుసు మరియు ఇది అతని యొక్క బలహీనమైన పాత్రను మరియు ప్రభావమును సూచిస్తుంది.

**వచనము 33**. కుమార్తెలు తమ తండ్రికి **ద్రాక్షారసము త్రాగించినది రాత్రి సమయం అని తప్ప**, ఆ అనైతికమైన కార్యము యొక్క కొన్ని వివరాలు మాత్రమే అనుబంధం కలిగి ఉన్నవి. అతను త్రాగిన తరువాత, అతని **పెద్దకుమార్తె లోపలికి వెళ్లితన తండ్రితో శయనించింది** మరియు ఆమె ఎప్పుడు శయనించెనో యెప్పుడు లేచిపోయెనో అతనికి తెలియలేదు. మరో మాటలో, ఏమి జరిగిందో అతనికి తెలియలేదు.

**వచనములు 34, 35**. మరలా, రెండవ రాత్రి కూడా లోతును పొందే వ్యూహాన్ని పునారావృతం చేసెను తద్వారా **చిన్న కుమార్తె** అతనితో **శయనించవచ్చు**. మునుపటి వలె, ఆమెఎప్పుడు **శయనించెనో యెప్పుడు లేచిపోయెనో అతనికి తెలియలేదు**, కాబట్టి అతనికి ఏమి జరిగిందో తెలియలేదు. అతనికి ద్రాక్షారసమును అందించినట్లు లేదా దానిని త్రాగమని ప్రోత్సాహపరచినట్లు వాక్యము మనకు తెలియజేయలేదు; వారు అతనిని పొందడానికి ఆయనకు **ద్రాక్షారసమును త్రాగించిరి అని ప్రకటింపబడింది**. వారు దీనిని వరుసగా రెండు రాత్రులలో చేసిరి. ఈ సంఘటన క్రమంలో లోతు ఒక నిష్క్రియాత్మక బలహీనుడుగా కనిపిస్తున్నాడు, కుమార్తెలు ద్రాక్షారసమును త్రాగించినప్పుడు వారి ఆజ్ఞలను ఎదురించలేకపోయి మరియు వారు ఆయనను

ఉపయోగించుకునేడప్పుడు పూర్తిగా తెలియని వానిగా ఉన్నాడు.

వారి పన్నాగమును సాధించుటకు పర్వత గుహలో దాగుకొనినప్పుడు కుమార్తెలకు సరిపడినంత ద్రాక్షారసము ఎక్కడ దొరికిందో మనకు తెలియదు. సొదొమ మరియు గొమొఱ్ఱాలతో పాటు ద్రాక్షారసము సరఫరా మరియు లోయ సమీపంలో ద్రాక్షతోటలు నాశనము కాకపోతే, ఆ ప్రాంతంలో ప్రజలు ఇంకను బ్రతికివుండే వారు. అలా అయితే, వారి తండ్రి నుండి సంతానం కలిగించుకోవాలనే ఆ స్త్రీ యొక్క మోసపూరితమైన ప్రణాళిక అనవసరం.

**వచనము 36**. లోతుతో దేశద్రోహదమైన లైంగిక సంబంధాల ఫలితంగా అతని **యిద్దరి కుమార్తెలు ... తమ తండ్రివలన కుమారుని కలిగి ఉన్నారు** అంటే "వారు గర్భవతులైరి." జరిగిన సంగతిని గురించి అతనే పుట్టబోయే వారికి తండ్రియని యెప్పుడు మరియు ఎలా చెప్పారో ఏ సమాచారము ఇవ్వబడలేదు. ఇటువంటి వివరాలన్నీ పాఠకుల ఊహకు విడిచిపెట్టబడింది.

**వచనములు 37, 38.** ఈ అధ్యాయములో గల చివరి రెండు వచనములు ఇశ్రాయేలీయుల యొక్క పొరుగువారి వంశములను వెలికితీయడంలో రచయిత యొక్క ఆశను సూచిస్తుంది (10:1–32; 25:12–18; 36:1–43ని పోల్చండి). లోతు యొక్క కథ **పెద్దకుమార్తె కుమారుని కనడంతో** ముగియబడుతుంది. ఈ కుమారునికి మోయాబను పేరు పెట్టెను, అంటే "తండ్రి నుండి" అని అర్థం.[17] **అతడు మోయాబీయులకు పితరుడుగా** ఎంచబడెను.

అదే విధముగా, **చిన్నకుమార్తె కుమారుని కని అతనిని బెన్నమ్మి** అని పిలచెను. బెన్నమ్మి అనుదానికి "నా ప్రజలకు కుమారుడు" అని అర్థం. అయితే, ఇది "నా బంధువు కుమారుడు"గా అనువదించబడాలి ఎందుకంటే ఇక్కడ మగ సంబంధంపై అవధారణ ఉన్నది అది "తండ్రివైపు బంధువు."[18] **అతడు అమ్మోనీయులకు పితరుడుగా** ఎంచబడును.

**నేటి వరకు** అనే వ్యక్తీకరణ మోషే ఈ వివాదాస్పదముకు రచయిత అని తెలుస్తుంది. ఇది ఇశ్రాయేలీయులు కనానుపై దాడి చేయక మునుపు మరియు తరువాత అమ్మోనీయుల మరియు మోయాబీయుల రాజ్యాలు అణచివేసినప్పుడు జరిగియుండవచ్చు.

అగమ్యాగమన మేఘము వారి జననాలపై వ్రేలాడదీసియున్నప్పటికీ, కథనాలు ఈ యిద్దరి కుమారుల గురించి అవమానకరముగా మాట్లాడలేదు. రచయితకు తమ పాఠకుల యొక్క నైతిక విలువలు తెలుసు కాబట్టి కుమార్తెల యొక్క ఆశ్చర్యకరమైన ప్రవర్తన యొక్క ఆక్షేపణను భావించాడు. అయితే, చాలా తరముల తరువాత ఇశ్రాయేలీయులు అరణ్యములో ఉన్నప్పుడు, దేవుడు మోషేను మోయాబీయులను మరియు అమ్మోనీయులను వేధించవద్దని చెప్పెను ఎందుకంటే లోతు వారసులుగా వారికి భూమిలో ఒక భాగమును ఇచ్చెను (ద్వితీ. 2:9, 19). ఇది తరువాతే, మోయాబీయులు మరియు అమ్మోనీయులు ఐగుప్తు

నుండి వచ్చునప్పుడు వారు ఆతిథ్యమియ్యక మరియు కనాను మార్గములో వారి భూములద్వారా త్రోవను నిరాకరించినప్పుడు ఖండించినప్పుడు లోతు వారసుల మధ్యలో శత్రుత్వం రేగింది (ద్వితీ. 23:3, 4).

అప్పుడు మోయాబీయుల రాజైన బాలాకు, బిలామును బాడిగకు తీసుకొని ఇశ్రాయేలీయుల మీదకు వచ్చి వారిని శపించుట ద్వారా యుద్ధంలో ఓడించవచ్చు అనుకొనెను (సంఖ్యా. 22–24). ఆ పన్నాగం విఫలమైనప్పుడు, మోయాబు స్త్రీలు అనేకమంది ఇశ్రాయేలీయులతో వ్యభిచారము మరియు విగ్రహారాధన చేయసాగిరి తద్వారా దేవుని ఉగ్రత వారిపైకి దిగివచ్చెను (సంఖ్యా. 25: 1–9).

మోషే సమయము తరువాత మరియు పాత నిబంధన చరిత్రంతా, మరియు అమ్మోనీయులతో మరియు మోయాబీయులతో ఇశ్రాయేలీ యులకు గల సంబంధము తరచుగా జరిగే ఒక ఘర్షణగా ఉన్నది (న్యాయాధి. 3:12–30; 10:6–11:33; 1 సమూ. 11:1–11; 2 సమూ. 10:1–14; 2 రాజులు 3:4–27; జెఫన్యా 2:8–11). అన్నింటిలో అత్యంత విషాదమైన సంఘటన ఏమిటంటే సొలొమోను మరియు తరువాత ఇశ్రాయేలు రాజులు మరియు యూదా రాజులు వారి దేవుళ్లను మరియు ఇతర దేవుళ్లను ఆరాధించిరి. తద్వారా దేవుని ప్రజలలో విభజనకు దారితీసి రెండు రాజ్యాలను పతనం చేసింది (1 రాజులు 11:5–11; 2 రాజులు 16:1–4; 17:6–18; 21:1–16; 23:10–13; 24:1–4)

## అన్వయము

### ప్రపంచముతో సాంగత్యం వలన విషాదం (19:1–29)

అబ్రాహాము నుండి వేరైన తరువాత లోతు ఆత్మీయ క్షీణతకుగల విషాద పరిణామాలను 19వ అధ్యాయము వర్ణిస్తుంది. మృత సముద్రము దగ్గరనున్న యోర్దాను లోయ యొక్క భూసారము వలన అతని గుడారమును సొదొమ వైపుకు కట్టుకొనుటను కోరినప్పుడు ఇది ఒక అమాయక మార్గములో ప్రారంభమైంది (13:10–13). లోతు అక్కడ నివసించిన ప్రజల యొక్క దుర్మార్గాన్ని గూర్చి విన్నాడా? అబ్రాహాము అక్కడకు వెళ్లే ముందే ఐగుప్తులో జరిగే దుష్ట అలవాట్లను గురించి విన్నాడు (12:10–13), కాబట్టి అతను మరియు అతని అన్న కుమారుడు కూడా సమీపములోనున్న సొదొమ ప్రజల పాపముల గురించి వినియుండ వచ్చును. అబ్రాహాముకు ఐగుప్తులో దారితప్పిన అనుభవము నుండి అబ్రాహాము ప్రత్యక్షంగా నేర్చుకున్నాడు. లోతు ఆలస్యం అయ్యేవరకు తన నిర్ణయానికిగల విషాద పరిణామాలను తెలుసుకొనుటకు అతడు కనులు మూసుకొనియుండవచ్చు. దైవిక ప్రభావము నుండి మనలను మనము వేరుచేసుకొని మరొక ప్రత్యామ్నాయమును ఎంచుకోడం ద్వారా కలిగే గొప్ప

ప్రమాదమును గూర్చి ఈ కథనుండి నేర్చుకొనవచ్చు (1 కొరింథీ. 15:33).

దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపును. ఎవరూ కూడా ఇతరుల ప్రభావం నుండి మినాయించబడలేరు. మొదటిగా, అబ్రాహాముతో తనకున్న సంబంధమును విడిచి సొదొమ దగ్గరనున్న యొర్దాను లోయలో నివసించు టకు ఎన్నుకొనినప్పుడు లోతు ఈ విధమైన భ్రాంతిని కలిగియుండవచ్చు. పేతురు తరువాత అతనిని "నీతిమంతుడని" పిలచెను. ఎందుకంటే, అతను నగరములో ప్రవేశించినప్పుడు, ప్రజల అనైతిక పద్ధతులకు తలొగ్గలేదు. అయితే, వారి అక్రమమైన క్రియల విషయములో "దినదినము తన మనస్సును నొప్పించుకొనుచు వచ్చెను" (2 పేతురు 2:7, 8).

మొదటిసారిగా, లోతు అబ్రాహాము యొక్క జోక్యం వలన తప్పించబడెను, అతను జైలు ఖైదీగా చేరలోనికి తీసుకొనిపోబడెను (14:12, 16); కాని అతను సొదొమకు తిరిగి వెళ్లెను. అలాంటి అనుభవాలు తన జీవితం దేవుని చిత్త ప్రకారముగా లేదని అతనిని హెచ్చరించియుండవచ్చు; కాని ఒకవేళ అలాటి ఆలోచనలు ఆయనకు సంభవిస్తే, అతను వాటిని లక్ష్యము చేయలేదు. దానికి బదులుగా అతను నగరునకు తిరిగి వచ్చి, తన కుటుంబమును ఆ స్థలములోనున్న దుష్టత్వముకు లొంగదీసెను. అతను మరియు అతని కుటుంబము దీని ద్వార తీవ్రంగా ప్రభావితం కావలసిన అవసరం లేదని హేతుబద్ధమైన ఆలోచన చేసియుండవచ్చు, కాని వారు ప్రభావితమయ్యారు.

ఎవరితో నివసిస్తున్నామో మరియు పని చేస్తున్నామో, ఎవరితో దగ్గర సంబంధం కలిగి ఉంటున్నామో మనం జాగ్రతగా ఉండాలి. యాకోబు చెప్పిన విధంగా, "యీ లోకస్నేహము దేవునితో వైరము" (యాకోబు 4:4). మన పిల్లలు ఎలాటి స్నేహం చేస్తున్నారో అన్నదానిని బట్టి కూడా మనం జాగ్రత్త పడాలి. యువత ఎప్పుడూ కూడా ఎదుటి వారి చేత ఇష్టపడాలి మరియు ఇతరుల చేత అంగీకరించబడాలి అనుకుంటారు, అప్పుడు "ఈ లోక మర్యాదను అనుసరించాల్సిన" (రోమా. 12:2) ఒత్తిడి వారిపై ఎల్లప్పుడు ఉంటుంది. తోటివారి ఒత్తిడికి వ్యతిరకంగా ఉండడం ఏ ఒక్కరికీ కూడా సులభం కాదు.

లోకము నుండి మనము తప్పించుకోలేము; మన యొక్క సవాలు ఏంటంటే ఈ లోకంలో జీవించాలి కాని లోక సంబంధులుగా ఉండకూడదు (యోహాను 17:14–18). లోకము చేత లగాబడకుండా లోకమును ఎలా మార్చాలో యేసే దీనికి ఉదాహరణ. చాలా మంది వారికివారిగా ఈ లోక ఒత్తిడులను వ్యతిరేకించడానికి సరిపడినంత బలవంతులు కారు. జ్ఞాని ఒకసారి ఇలా చెప్పెను, "ఒంటిగాడై యుండుటకంటే ఇద్దరు కూడి యుండుట మేలు ... వారు పడిపోయినను ఒకడు తన తోడివానిని లేవనేత్తును" (ప్రసంగి 4:9, 10a). అప్పుడు ఇలా జోడించెను "ఒంటరి యగు నొకనిమీద మరియొకడు పడినయెడల ఇద్దరు కూడి వాని నెదిరింప గలరు" (ప్రసంగి 4:12). ఈ వచనముల యొక్క

విషయం ఏమిటంటే అది ఒకడు పడిపోయినప్పుడు తన సహచరుడు సరఫరా చేసే శరీరబలం, కాని ఒక స్నేహితుడు తన సహచరునికి తిరస్కారణలలో, హింసలలో వచ్చే శోధనలను మరియు బెదిరింపులను ఎదుర్కొని నిలబడడానికి ఇచ్చే నైతిక లేదా ఆత్మీయ బలమునుకు కూడా ఇదే సూత్రము వర్తిస్తుంది. ప్రభువు తన శిష్యులను ఇద్దరిద్దరిగా పంపడానికి గల కారణము ఖచ్చితముగా ఇదే (మార్కు 6:7), మరియు అబ్రాహామును విడిచి లోతు సొదొమ సమీపంలోనికి వెళ్లినప్పుడు తన జీవితంలో అత్మీయకంగా క్రుంగిపోవడానికి గల కారణము బహుశా ఇదే కావచ్చు.

*జీవితంలో నిజంగా ముఖ్యమైనవాటిని గూర్చిన ప్రాముఖ్యతలను దుష్ట సాంగత్యము వక్రీకృతం చేస్తుంది.* ఇది ఒకని సొంత అవసరాలపై దృష్టి పెడుతుంది: తన సుఖము, అవసరము, విజయము మరియు సంపద. దేవునికి ప్రథమ స్థానం ఇచ్చుటకు లేదా తనకు, తన కుటుంబానికి మరియు తన పనివారికి, వారి కుటుంబాలకు సొదొమ వల్ల వచ్చే శారీరక మరియు ఆత్మీయ ప్రమాదాలను గుర్తించడానికి సరిపడినంత విశ్వాసం లోతుకు లేదు.

లోతు యొక్క తొలి దశ గురించి మనకు చాలా తక్కువ తెలుసు. దేవుడు అబ్రాహామును పిలిచినప్పుడు వారు విగ్రహారాధలో ఉన్నారు (యెహో. 24:2); వారు ఊబు విడిచి కనానుకు వెళ్లుటకు ముందే లోతు తండ్రియైన హారాను మరణించాడు (11:28, 31). అతని తాత లేదా పిన్నతండ్రి అయిన నాహోరు నిజదేవునియందు విశ్వాసముంచారని ఎక్కడా కూడా చెప్పలేదు. కొంత విశ్వాసం అతని మామయ్యైన అబ్రాహాము దగ్గర నుండి ఉద్భవించినప్పటికీ కూడా లోతు విశ్వాసి అని ఏ వాక్యములో కూడా చెప్పలేదు. అబ్రాహాము వలె అతను బలిపపీఠం కట్టడం కానీ, ప్రార్థించడం లేదా ఆరాధించడం గాని మనం అస్సలు చదవము. సొదొమ ప్రజల దుష్ట జీవితమును బట్టి అతని ప్రాణము బాధించబడినప్పుడు అతను "నీతిమంతుడు" అని మాత్రం చెప్పబడ్డాడు (2 పేతురు 2:7, 8).

లోతు యొక్క సమృద్ధి దీవెనలకొరకై దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం గాని లేదా దూతలు అతనికి రాబోయే తీర్పు గూర్చి హెచ్చరించినప్పుడు కృతజ్ఞుడై ఉండుట వాక్యము ఎప్పుడూ చెప్పలేదు. నిజానికి, దేవదూతలు అతనిని అతని కుటుంబమును రక్షించేడప్పుడు వారిని అతడు ఎదిరించాడు. వారు హెచ్చరించిన విధముగా పర్వతమునకు పారిపోవుటకు బదులుగా, సోయరు పట్టణము ప్రయాణము చేయుటకు దూరంగా ఉన్నదని వారితో వాదించాడు. సొదొమ అతనిపై అలాటి ఒక పట్టు కలిగి ఉన్నది కాబట్టి లోతును ఆ నగరము నుండి బయటకు లాగాల్సివచ్చింది. అతని అల్లుడును హెచ్చరించినప్పటికీ, అతని పనివారిని మరియు వారి కుటుంబాలను హెచ్చరించడానికి అతను స్పష్టంగా ఎటువంటి ప్రయత్నములు చేయలేదు. తన ప్రాధాన్యతలు వక్రీకృతమయ్యాయి మరియు

దుష్టనగరమైన సొదొమను గూర్చి తప్ప అతని జీవితమును గూర్చి ఆలోచించలేకపోయాడు. యేసు యెరూషలేము పతనమును సమీపిస్తుండుట చూసినప్పుడు (మత్తయి 24:2, 16–21), ఆయన ప్రజలను వెనుదిరిగి తన ఇంటివైపు మరియు పొలమువైపు చూడవద్దని “లోతు భార్యను జ్ఞాపకము చేసికొనుడని” చెప్పి హెచ్చరించెను (లూకా 17:32).

*స్నేహితులపై, కుటుంబంపై మరియు భాగస్వాములపై కలిగించే మంచి ప్రభావమును దుష్ట సాంగత్యము నాశనం చేస్తుంది.* లోతు కొంత సమయం వరకు సొదొమ వారి కిరాతక పద్ధతులను గూర్చి వ్యతిరేకంగా మాట్లాడకుండా దుష్ట వాతావరణంలో నివసించాడు. తన ఆశ్రయం క్రిందకి వచ్చిన పురుషులతో (దేవదూతలు) ముఠా అత్యాచారం చేస్తున్నపుడు వారిని ఆపివేయడానికి ప్రయత్నించినప్పుడు మంచి కోసం తన బలహీనమైన ప్రభావం ప్రభావవంతంగా లేదు (19:8). నగరానికి వచ్చిన సందర్శకుల కంటే తన యిద్దరి కుమార్తెలను తమ కామ సంతృప్తి కోసం వాడుకోవడం మంచిదని ఒక ఆశ్చర్యకరమైన సలహా ఇచ్చాడు. మంచికోసం లేదా పరిపూర్ణమైన దాని కోసం నిలబడకుండా, లోతు రెండు దుష్ట పనుల కంటే తక్కువగా భావించి ప్రతిపాదించాడు: ఈ నైతిక హీనమైన పురుషుల చేతిలోనికి నిస్సహాయమైన తన యిద్దరి కుమార్తెలను అప్పగించాడు. దీని ద్వారా అలాటి కిరాతక పద్ధతులకు దగ్గరగా నివసించడం వల్ల తన నీతి ఎంతగా రాజీపడిందో అర్థమౌతుంది. తన నైతిక దిక్సూచిని కోల్పోయినట్లుగా కనిపిస్తుంది. ఎందుకంటే, సొదొమీయులకు భయపడి ఒక “రహస్య” శిష్యుడుగా ఉన్నాడు (యోహాను 19:38). అన్యుల చీకటికి కాంతిని ఇవ్వడానికి బదులు తన దీపమును “కుంచం క్రింద” పెట్టాడు (మత్తయి 5:15), తద్వారా ఆ దీపము అవసరములో ఉన్నవారు చూడలేకపోయారు.

తన తండ్రి వారిని కామంతో నిండిన ఆ జనసముహమునకు అప్పగించినప్పుడు ఆ కుమార్తెలు ఏ అనుభూతి చెందారో ఊహించవచ్చు. వారు తన తండ్రిపై గౌరవమును మరియు ఒకవేళ అబ్రాహాము దేవుడైన యెహోవా గురించి వారికి చెప్పినట్లయితే దేవునిపై గౌరవమును కూడా కోల్పోయియుండవచ్చును. అలాటి నిందల నుండి వారిని రక్షించకుండా ఈ దుష్ట పురుషులకు వారిని అప్పగించడం ద్వారా, వారి తండ్రి కుమార్తెలను ప్రేమించుటకంటే కూడా ఆమోదించిన సిగ్గులేని ప్రజలను ప్రేమించాడని చెప్పి నిర్ధారించియుండవచ్చు (1 యోహాను 2:15, 16). పిల్లలు లేకుండా ఉండుటకంటే తన తండ్రితో శయనించడమే మంచిది అని తన కుమార్తెలు అనుకొనడంలో ఆశ్చర్యం ఉందా? లైంగిక పిచ్చి కలిగిన జనులను వారిపైకి రప్పించినదాని కంటే ఇది తక్కువ ప్రమాదకరం అని నిర్ణయానికి వచ్చియుండవచ్చు.

ఇంటిబయట ఉన్న పురుషుల–యొక్క స్పందనవారి పాప కార్యాలకు న్యాయాధిపతిగా ఉన్న పరదేశియైన లోతుకు వ్యతిరేకముగా ఉన్నది. వారిని

సందర్శించిన యిద్దరి సందర్శకులపై వారికున్న ప్రణాళిక కంటే కూడా అతనిని అధ్వాన్నంగా బెదిరించారు (19:9).

లోతుకు సంబంధించి, మనం ఇలా అడగాలి, "వారు వినాశనానికి క్షతగాత్రులు కాకుండా తమపై రాబోయే విపత్తు గురించి పనివారికి మరియు వారి కుటుంబాలకు చెప్పడానికి ఎందుకు ప్రయత్నించలేదు." అతని అల్లుళ్ల వలె వారు కూడా అతనిని ఎగతాళి చేసి వెక్కిరించారా (19:14)? అతని గొఱ్ఱల మందలను అప్పగించిన పనివారితో అతని విశ్వాసనీయతను కోల్పోయాడా? వాక్యము ఈ ప్రశ్నలకు జవాబులు ఇవ్వలేదు; కాని లోతు దేవదూతలతో వాదించడంలో సమయం వ్యర్థం చేయకుండా ఉంటే అతడు నమ్ముకున్న పనివారికి ప్రమాదం గురించి హెచ్చరించడానికి సమయం సరిపోయేది.

లోక ప్రేమ లోతుపై, అతని భార్యపై మరియు అతని కుమార్తెలపై పట్టు కలిగి ఉంది. అందుకని వారు వారి ఇంటిని మరియు ఆస్తులను వీడలేదు. కాబట్టి దేవదూతలు వారిని చెయ్యి పట్టుకొని సొదొమ బయటకు ఈడ్చుకు వచ్చారు (19:16). లోతు మరియు అతని కుటుంబము సొదొమలో తమ ధనమును కూర్చుకొనిరి (మత్తయి 6:21, 24); మరియు అది పోయినప్పుడు, వారు విరిగిన దయనీయ ప్రజలు.

*దుష్ట సహచరుల పద్ధతులు తనిఖీచేయనివైతే దేవుని విధ్వంసక తీర్పుకు దారి తీస్తాయి.* "దేవుడు ప్రేమ" (1 యోహాను 4:8), ఎల్లప్పుడు ప్రేమించడం మరియు నశించిన లోకమును విడిపించడం దేవుని మొదటి కోరికైయుంది (యోహాను 3:16). తిరిగుబాటుదారులైన వ్యక్తులు ఆయన వైపు తిరిగి రక్షించబడతారని నిరీక్షించి మానవాళి పట్ల ఆయన దీర్ఘశాంతమును చూపుచున్నాడు (నిర్గమ. 34:6, 7). అయితే, హృదయము కఠినమైనప్పుడు, మానవ పాపపు గిన్నె నిండినప్పుడు, మరియు దేవుడు మానవుల పాశ్చాత్తాప హృదయాలను సహించలేడు, పాపమునకు ఆయన యొక్క నీతిగల తీర్పుకు వ్యక్తీకరణముగా దుష్టులపైన ఆయన నాశనమును పంపును (18:20, 25). 6 నుండి 8 అధ్యాయాల వరకు నోవహు సమయములో ఆయన దీనిని చేసెను మరియు మరలా 19:24, 25లో సొదొమ గొమొఱ్ఱాలో అగ్నిప్రమాదంలో చేసెను.

లోతు తన నివాసమును ఏర్పరచుకున్న దుర్మార్గ నగరం యేసు బోధనలలో ఒక ఉదాహరణగా పనిచేస్తుంది. కపెర్నహూములో చేసిన "అద్భుతములు" "సొదొమలో చేయబడిన యెడల అది నేటి వరకు నిలిచియుండును"; అందుకని "విమర్శదినమందు నీ గతికంటె సొదొమ దేశపువారి గతి ఓర్వతగినదై యుండునని మీతో చెప్పుచున్నాననెను" అని వ్రాయబడెను (మత్తయి 11:23, 24). లోతు దినములలో, ప్రజలు "తినుచు, త్రాగుచు, కొనుచు, అమ్ముచు, నాటుచు, ఇండ్లు కట్టుచు నుండిరి; అయితే లోతు సొదొమ విడిచిపోయిన దినమున ఆకాశము నుండి అగ్ని గంధకములు కురిసి వారినందరిని నాశనం చేసెను." "ఆ ప్రకారమే

మనుష్యకుమారుడు ప్రత్యక్షమగు దినమున జరుగును" అని చెప్పెను (లూకా 17:28–30).

ఒకప్పుడు భుసారమైన యోర్దాను లోయ దగ్గర గల నగరముల యొక్క నాశనం లోతు సమయంలో జరిగిన దుష్ట కార్యాలకు వ్యతిరేకముగా దేవుని నీతి తీర్పు వచ్చిందని నిశబ్దంగా సాక్ష్యమిస్తుంది. ఈ సంఘటన ఒక పుర్వగామిగా మరియు అలాటి కార్యాలు చేసే ప్రతివారికి ఒక హెచ్చరికగా నిలుస్తుంది: దేవుని కడవరి తీర్పు వస్తుంది (రోమా. 1:18–32; 2 పేతురు 2:6–10; యూదా 7). నీతిమంతులు ఫలితాన్ని గూర్చి భయపదవలసిన అవసరం లేదు. తన సొంత ప్రజలకు దేవుని సందేశం ఏమిటంటే, ప్రపంచ పాపమానవాళి నిమిత్తమై యేసు యొక్క ప్రాయశ్చిత్త మరణము, ఆయనయందు విశ్వాసముంచి వారి జీవితాలలో ఆయనను మహిమపరచిన వారిని ఆయన విడిపిస్తాడు (1 థెస్స. 5:1–11; 2 పేతురు 2:7–9). రక్షించబడాలని ఆశపడేవారు దేవుని సందేశముయందు విశ్వాసముతో మరియు విధేయతతో ప్రత్యుత్తరమిచ్చి, వారి పాపములకు పశ్చాత్తాప పడి, యేసును దేవుని కుమారునిగా ఒప్పుకొని మరియు పాపపరిహారార్థం కొరకై ఆయనలోకి బాప్తిస్మము పొందాలి (అపొ. 2:38; రోమా. 10:8–10).

---

## సూచనలు

[1]అదనపు సూచనల కోసం Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 1059 చూడండి. [2]Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18–50*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 33, n. 25. [3]Brown, Driver, and Briggs, 394. [4]W. Schottroff, "ידע," in *Theological Lexicon of the Old Testament*, trans. Mark Biddle, ed. Ernst Jenni and Claus Westermann (Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 2:515. [5]Harold G. Stigers, "גּוּר," in *TWOT*, 1:155. [6]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 266. [7]Carl Schultz, "צָעַן,"in *TWOT*, 2:650. [8]Edwin Yamauchi, "חָתָן," in *TWOT*, 1:302–3. [9]Brown, Driver, and Briggs, 338. [10]అబ్రాహాము కథనములో చాలా సంఘటనలు సమయముతో ప్రారంభమైనవి. ఈ జాబితా కొరకు Hamilton, 42 చూడండి.

[11]యోర్దాను లోయ భూమి ఉపరితలంపై ఉన్న పొడపైన, లోతైన మచ్చ మరియు ప్రతి శతాబ్దానికి సుమారు సగటున భారీ భూకంపమును చవిచూసే మహా రిఫ్ట్ లోయలో భాగంగా ఉన్నది. (George A. Turner, "Earthquake," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982], 2:4.) [12]Bruce K. Waltke, *Genesis: A*

*Commentary* (Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001), 279. [13]Derek Kidner, *Genesis: An Introduction and Commentary*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1967), 135. [14]Wisdom of Solomon 10:7 (NRSV). [15]Josephus *Antiquities* 1.11.4. [16]Brown, Driver, and Briggs, 461. [17]Gordon J. Wenham, *Genesis 16–50*, Word Biblical Commentary, vol. 2 (Dallas: Word Books, 1994), 62. [18]Hamilton, 53, n. 12.